# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 224 | హైదరాబాద్ | బుధవారం | 27- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-


# తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి

- త్వరగా మూడింటి అభివృద్ధికి చర్యలు
- కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం చర్చలు
- త్వరగా పూర్తి చేస్తామని హామీ



**న్యూఢిల్లీ,నవంబర్26(ప్రజాక్షేత్రం:**

రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.. ముఖ్యంగా వరంగల్ ఎయిర్ పోర్టు పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. భూ సేకరణ ఎంత తొందరగా పూర్తయితే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు చేపడతామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్త గూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణాలు చేపట్టాలని సీఎం ప్రతిపాదించారు.దిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశమయ్యారు. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. ఆయా మిగతా 2లో..

# జర్నలిస్టులకు ఇళ్లస్థలాల వ్యవహారం

- కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలకులదే పాపం
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్,నవంబర్26(ప్రజాక్షేత్రం:ల**

జేఎన్‌జే జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధాకరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ విషయంపై మంగళవారం హైదరాబాద్‌లో బండి సంజయ్ మిగతా 2లో...

# మహారాష్ట్ర కొత్త సీఎంపై సస్పెన్స్ కంటిన్యూ

- కొత్త ముఖ్యమంత్రిపై వీడని సందిగ్ధత!!
- గవర్నర్‌కు షిండే రాజీనామా సమర్పణ



**ముంబై, నవంబర్ 26(ప్రజాక్షేత్రం:**

మహారాష్ట్ర కొత్త సీఎంపై సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది. ఫడ్నవిస్, షిండే మధ్య కుర్చీ నీదానీదా అన్నట్లుగా రాజకీయం సాగుతోంది. అయితే, ఫడ్నవీస్, అజిత్ పవార్‌తో కలిసి రాజ్‌భవన్‌కు వెళ్లారు షిండే. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ముంబైలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్‌కు రాజీనామా లేఖ సమర్పించారు. డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్‌తో కలిసి రాజ్‌భవన్‌కు వచ్చిన సీఎం షిండే తన రాజీనామాను అందజేశారు.మహారాష్ట్ర శాసనసభ పదవీకాలం నేటితో ముగియనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవికి ఏక్‌నాథ్ షిండే రాజీనామా చేశారు. గవర్నర్ రాజీనామాను ఆమోదించి, కొత్త మిగతా 2లో..

## డిజైన్ లేకుండానే సుందిళ్ల బ్యారేజీ

# 2ఏ బ్లాకు నిర్మాణం

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్ల వెల్లడి




**హైదరాబాద్,నవంబర్26(ప్రజాక్షేత్రం:**

సుందిళ్ల బ్యారేజీలోని 2ఏ బ్లాకును డిజైన్ లేకుండానే నిర్మాణం ప్రారంభించినట్టు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్లు తెలి పారు. కాళేశ్వరం కమిషన్ ముందు మంగళవారం 16 మంది క్షేత్రస్థాయి ఇంజినీర్లు విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు మిగతా 2లో...

## ఛత్తీస్‌గఢ్‌లో పట్టాలు తప్పిన

# 20 బోగీలు..




- రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం..!

**బిలాస్‌పూర్, నవంబర్ 26(ప్రజాక్షేత్రం:**

ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ రైల్వే డివిజన్ పరిధిలో ఓ రైలు 20 బోగీలు పట్టాలు తప్పింది. బొగ్గు లోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలు బిలాస్‌పూర్ నుంచి కట్నీకి వెళ్తోంది. ఈ క్రమంలో ఖోంగ్‌సార్ మధ్య రైలు పట్టాలు తప్పింది. ఏకంగా రైలులోని 20 బోగీలు పట్టాలు తప్పాయి. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మిగతా 2లో...

# ఇచ్చిన మాట ప్రకారం కులగణన


- కులగణనతోనే ఆర్థిక, సామాజిక న్యాయం
- రాహుల్ మాట మేరకు తెలంగాణలో విజయవంతం
- ఎఐసిసి సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో సిఎం రేవంత్




## గత పదేళ్లలో రైల్వే శాఖలో

# 5లక్షల మందికి ఉద్యోగాలు

- రానున్న కాలంలో మరిన్ని ఉద్యోగాల కల్పన
- రైల్వే చరిత్రలో తొలిసారిగా వార్షిక రిక్రూట్‌మెంట్ క్యాలెండర్
- కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి




**న్యూఢిల్లీ, నవంబర్ 26(ప్రజాక్షేత్రం:**

పదేళ్లలో రైల్వే శాఖ 5లక్షల ఉద్యోగులను రిక్రూట్ చేసుకుందని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు.. గత దశాబ్ద కాలం (2014 -2024) లో రైల్వే శాఖ ఐదు లక్షల మంది ఉద్యోగులను రిక్రూట్ చేసిందని, ఇది అంతకు ముందు దశాబ్దం (20042014) కంటే ఎక్కువగానే ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సోమవారం తెలిపారు. నాగ్‌పూర్‌లోని అజనీ రైల్వే గ్రౌండ్‌లో జరిగిన ఆల్ ఇండియా ఎస్సీ/ఎస్టీ రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ జాతీయ సదస్సులో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ఈ ప్రకటన చేశారు. ప్రస్తుతం 12,000 జనరల్ కోచ్‌లు ఉత్పత్తిలో ఉన్నాయని, రానున్న కాలంలో మరిన్ని ఉద్యోగాలు ఇస్తామని కేంద్ర మిగతా 2లో...

## నాలుగు రాష్ట్రాల్లో త్వరలో

# రాజ్యసభ ఉప ఎన్నికలు




**న్యూఢిల్లీ, నవంబర్ 26(ప్రజాక్షేత్రం:**

ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, హర్యాణా రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఆరుస్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎన్నికల మిగతా 2లో..

## కేరళలో ఘోర

# రోడ్డు ప్రమాదం

- రోడ్డు పక్కన గుడారాలను ఢీకొట్టిన ట్రక్కు
- ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి



ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
బుధవారం 27 నవంబర్ 2024

# మహారాష్ట్ర కొత్త సీఎంపై సస్పెన్స్ కంటిన్యూ

మెదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రిని నియమించే వరకు తాత్కాలిక ముఖ్యమంత్రిగా ఏకనాథ్ షిండేను నియమిస్తూ లేఖను అందజేశారు. ప్రమాణస్వీకార కార్యక్రమం వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా వ్యవహరించాలని గవర్నర్ ఏక్నాథ్ షిండేను ఆదేశించారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శివసేన, ఎన్సీపీల మహాకూటమి విజయం సాధించింది. నవంబర్ 23 న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 'మహాయుతి' కూటమి భారీ మెజారిటీ సాధించింది. మహాకూటమిలో భాగమైన బీజేపీ 132 సీట్లు, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 57 సీట్లు, అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) 41 సీట్లు గెలుచుకున్నాయి. అదే సమయంలో, మహా వికాస్ అఘాడిలో చేరిన శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే) గరిష్టంగా 20 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ 16 స్థానాలు, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్‌చంద్ర పవార్) 10 స్థానాల్లో గెలుపొందాయి. సమాజ్‌వాదీ పార్టీ రెండు స్థానాల్లో గెలుపొందగా, ఇతరులు 10 స్థానాల్లో విజయం సాధించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. సీఎం పదవికి సంబంధించి ముంబైలో పలు దఫాలుగా సమావేశాలు జరిగినా ఢిల్లీలో ఖరారు కావాల్సి ఉంది. బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనడానికి ఢిల్లీకి వచ్చారు. అయితే భారతీయ జనతా పార్టీ పెద్దలు ఎవరినీ కలవకుండా ముంబైకి తిరిగి వచ్చారు. బీజేపీ అగ్రనేతలెవరినీ ఆయన కలవలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహ వేడుకకు హాజరైన తర్వాత ఫడ్నవీస్ తిరిగి విమానాశ్రయానికి వెళ్లినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. నిజానికి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి ఘనవిజయం సాధించింది. గెలుపు తర్వాత సీఎం ఎవరన్న దానిపై మల్లగుల్లాలు పడుతోంది. మహారాష్ట్ర అసెంబ్లీ పదవీకాలం నేటితో ముగియనుంది. ఈరోజు సీఎం పదవికి ఏక్‌నాథ్ షిండే రాజీనామా సమర్పించనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీని తర్వాత మహారాష్ట్రలో ఎవరి హస్తం ఉంటుందన్న ఉత్కంఠ నెలకొంది. ఫడ్నవీస్ సీఎం అవుతారా లేక ఏక్‌నాథ్ షిండేకు కమాండ్ వస్తుందా.. లేక అధికారం వేరొకరికి దక్కుతుందా అనేది ఇప్పటికిప్పుడు నిర్ణయించలేదు. మహారాష్ట్ర కొత్త సీఎంపై సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది. ఫడ్నవిస్, షిండే మధ్య కుర్చీ నీదానీదా అన్నట్లుగా రాజకీయం సాగుతోంది. కీలక సమయంలో సంచలన ట్వీట్ చేశారు ఏక్‌నాథ్ షిండ్. తనను కలవడానికి రావొద్దంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే. తన ఇంటి ముందు హడావిడి చేయొద్దంటూ నేతలకు సూచించారు. కొత్త సీఎంపై ఇంకా స్పష్టత రాకపోవడంతో షిండే కామెంట్స్ ఆసక్తికరంగా మారాయి. మహారాష్ట్ర ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మరోసారి అతిపెద్ద పార్టీగా అవతరించింది. 149 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 132 స్థానాల్లో విజయం సాధించింది. శివసేన 57 సీట్లు, ఎన్సీపీ 41 సీట్లు గెలుచుకున్నాయి. బీజేపీ అతిపెద్ద పార్టీ, అందుకే బీజేపీ ముఖ్యమంత్రి పీఠాన్ని ఆశిస్తోంది. అయితే ఇంకా ఎవరన్న దానికి సంబంధించి ఇంకా నిర్ణయం తీసుకోలేదు. అయితే, ఫడ్నవీస్ ముఖ్యమంత్రి పదవికి బలమైన నేతగా పరిగణిస్తున్నారు. మహాయుతి ఏకనాథ్ షిండే నాయకత్వంలో మహారాష్ట్రలో ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ, రాజకీయ సమీకరణాలను సెట్ చేయడం ఫడ్నవీస్‌గా కనిపించింది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి, మహాయుతికి తన వ్యూహంతో రికార్డ్ బ్రేకింగ్ విజయాన్ని అందించారు ఫడ్నవీస్. 2019లో ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కాలేకపోయారు. ఎందుకంటే ఉద్ధవ్ ఠాక్రే కూటమిని విచ్ఛిన్నం చేసి కాంగ్రెస్, ఎన్‌సిపితో కలిసి వెళ్లాలని నిర్ణయించుకున్నారు.అయితే, మీడియా కథనాల ప్రకారం, భారతీయ జనత పార్టీకి సీఎం పదవిని ఇవ్వాలని మహాకూటమిలో ఒప్పందం కుదిరినట్లు సమాచారం. దేవేంద్ర ఫడ్నవిస్ బీజేపీ నుండి ఈ బాధ్యతను పొందవచ్చని తెలుస్తోంది. శివసేన, ఎన్సీపీ వర్గాల నుంచి ఒక్కొక్కరు ఒక్కో డిప్యూటీ సీఎం ఉంటారు. అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించిన నేపథ్యంలో సీఎం పదవి కోసం బీజేపీ, శివసేన మధ్య పోటీ నెలకొంది. నిజానికి ఏకనాథ్ షిండేను సీఎం చేయాలని శివసేన డిమాండ్ చేస్తోంది. బీజేపీ ఎక్కువ సీట్లు గెలుచుకున్నప్పటికీ బీహార్‌లో నితీష్ కుమార్‌ను సీఎం చేసిన బీహార్ ఫార్ములా మహారాష్ట్రలో అమలు చేయాలని శివసేన డిమాండ్ చేస్తోంది. ఏడుగురు శివసేన ఎంపీలు కూడా ప్రధానిని కలిసి ఒత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే స్థానిక మీడియా కథనాల ప్రకారం దేవేంద్ర ఫడ్నవీస్ మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దాదాపు ఖరారు అయ్యినట్లు తెలుస్తోంది.

## కేరళలో ఘోర రోడ్డు ప్రమాదం

త్రిసూర్, నవంబర్ 26ప్రజాక్షేత్రం:

కేరళలోని త్రిసూర్ జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వల్పాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై రోడ్డు పక్కన నివసిస్తున్న సంచార జాతుల గుడారాలను వేగంగా వచ్చిన ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి చెందారు. లారీ ఢీకొన్న ఘటనలో గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. తెల్లవారుజామున 4:30 గంటల ప్రాంతంలో గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఘటనపై సమాచారం ఇస్తూ, గాయపడిన ఐదుగురిని త్రిసూర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో చేర్చామని, వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. పిల్లల్లో ఒకరికి ఏడాదిన్నర కాగా మరొకరికి నాలుగేళ్లు. మృతులంతా తమిళనాడు వాసులుగా గుర్తించారు. ఈ ఘటనకు కారణమైన లారీ డ్రైవర్, క్లీనర్‌లను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు.

## ఇచ్చిన మాట ప్రకారం కులగణన

న్యూఢిల్లీ,నవంబర్26ప్రజాక్షేత్రం:

తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళితులకు, ఆదివాసులకు భూ చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులు తెలుసుకున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు గాంధీ పరివార్ ఉందని.. రాహుల్ గాంధీకి అండగా తాము ఉన్నామని వ్యాఖ్యానించారు. రైతుల తరఫున నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ ఆందోళన చేశారని.. అందుకే కేంద్రం నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని వివరించారు. తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా కులగణన చేపట్టింది. కొన్ని చోట్ల ఇప్పటికే ప్రజల నుండి వివరాలు నమోదు చేసుకుంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సర్వే సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్వేలో మొత్తం 85 వేల మంది ఎన్యుమరేటర్లు, 8,500 మంది సూపర్‌వైజర్లు పాల్గొంటున్నారు. ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు చేసే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు పాల్గొంటున్నారు. ప్రతి కుటుంబంలో సభ్యులందరి ఫోన్, ఆధార్ నంబర్లు సహా సమస్త వివరాలతో కూడిన 75 ప్రశ్నలను అడిగి నమోదు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,17,44,954 కుటుంబాలున్నాయని.. ఇళ్లను 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించి కులగణన చేపట్టినట్లు రాష్ట్ర ప్రణాళిక శాఖ తెలిపారు.అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్?తోనే సాధ్యమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరికి సామాజిక న్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితర కీలక నేతలు హాజరయ్యారు. దేశంలో రాజ్యాంగ పవిత్రతను కాపాడింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుంటే.. మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ÷ర్ అయ్యారు. రాజ్యాంగ పరిరక్షణలో రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలంతా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క వర్గానికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని.. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కాపాడింది కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. కుల గణనతోనే ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని.. ఇందుకోసమే దేశవ్యాప్తంగా కుల గుణన కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని అందించింది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ప్రకారమే తెలంగాణలో కుల గణన చేపట్టామని.. కుల గణన సర్వే ఇప్పటి వరకు 92 శాతం పూర్తి అయ్యిందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణన సర్వేలోనూ కులాల లెక్కలు తీయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## గత పదేళ్లలో రైల్వే శాఖలో 5లక్షల మందికి ఉద్యోగాలు

మెదటిపేజీ తరువాయి

మంత్రి తెలిపారు. 2004 %-% 2014 మధ్య రైల్వే రిక్రూట్‌మెంట్ సంఖ్య 4.4 లక్షలు అని మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. భారతీయ రైల్వే చరిత్రలో తొలిసారిగా వార్షిక రిక్రూట్‌మెంట్ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టడాన్ని కూడా ఆయన హైలైట్ చేశారు. ఇది అంతకుముందెన్నడూ జరగలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బిఎల్ భైరవ, సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ధరమ్‌వీర్ మీనా, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ నీను తదితరులు పాల్గొన్నారు. పార్లమెంటులో అడుగుపెట్టే ముందు రాజ్యాంగానికి తలవంచాలన్న ప్రధాని నరేంద్ర మోదీ సంజ్ఞను కూడా వైష్ణవ్ అభినందించారు. రాజ్యాంగం పట్ల గౌరవం ప్రతీకాత్మకతకు మించినది.. అది ఆయన చర్యలో ప్రతిబింభిస్తుంద న్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కృషిని స్మరించుకునే సావనీర్‌ను వైష్ణవ్ ఆవిష్కరించారు. ముందుగా దీక్షాభూమిలోని సెంట్రల్ మెమోరియల్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళు లర్పించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రెండు రోజుల సదస్సు ఇవ్వాల్టితో ముగియనుంది.

## డిజైన్ లేకుండానే సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాకు నిర్మాణం

మెదటిపేజీ తరువాయి

చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన డిజైన్లు, నాణ్యతకు సంబంధించిన అంశాలపై డీఈ, ఏఈఈలను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు.రెండో బ్లాక్‌ను పరిగణనలోకి తీసుకొని సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాక్ నిర్మాణాన్ని డిజైన్ లేకుండానే ప్రారంభించినట్టు ఇంజినీర్లు తెలిపారు. అప్పటి చీఫ్ ఇంజినీర్ ఆదేశాల మేరకు పనులు చేపట్టినట్టు పేర్కొన్నారు. డిజైన్లు లేకుండా పనులు ఎలా చేపడతారని జస్టిస్ పీసీ ఘోష్ ఆక్షేపించారు. కొందరు ఇంజినీర్ల సమాధానాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషన్ ఛైర్మన్.. తప్పుదోవ పట్టించవద్దని స్పష్టం చేశారు. అఫిడవిట్‌లో ఒక సమాచారం, విచారణలో మరొక సమాచారం ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ విచారణలో ప్రమాణం చేసి అబద్ధం ఎలా చెబుతారని మండిపడ్డారు. అలా చేస్తే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పనులకు సంబంధించిన ప్లేస్మెంట్ రిజిస్టర్లు, మెజర్మెంట్ బుక్స్ పై ఇంజనీర్ల సంతకాలు తీసుకొన్న కమిషన్ వాటిని స్వాధీనం చేసుకొంది. బుధవారం మరో 18 మంది ఇంజనీర్లను కమిషన్ విచారించనుంది.

## ఛత్తీస్‌గఢ్‌లో పట్టాలు తప్పిన 20 బోగీలు..

మెదటిపేజీ తరువాయి

సహాయక చర్యలు చేపట్టారు. ట్రాక్‌ను క్లియర్ చేసి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించే పనులు మొదలు పెట్టారు. మంగళవారం ఉదయం బొగ్గుతో కూడిన గూడ్స్ రైలుకు చెందిన 20 వ్యాగన్లు పట్టాలు తప్పడంతో ప్యాసింజర్ రైళ్ల రాకపోకలపై ప్రభావం పడిందని రైల్వే అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగనప్పటికీ, బిలాస్‌పూర్-కట్నీ సెక్షన్‌లో అప్ అండ్ డౌన్ లైన్లలో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగిందని వారు తెలిపారు. రైలు పట్టాలు తప్పడానికి గల ఖచ్చితమైన కారణాలు విచారణ తర్వాత తెలుస్తాయని అధికారులు తెలిపారు. ఈ ఘటనతో ఆ మార్గంలో నడిచే పూరీ యోగ్నాగ్రి రిషికేష్ ఉత్కల్ ఎక్స్‌ప్రెస్, దుర్గ్ %-% ఎంసీటీఎమ్ (ఉధంపూర్) ఎక్స్‌ప్రెస్ సహా పలు ప్యాసింజర్ రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆయా రైళ్లను దారి మళ్లించినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

## నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు

మెదటిపేజీ తరువాయి

సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఈసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం.. డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. డిసెంబర్ 10నినామినేషన్లకు చివరి తేదీగా నిర్ణయించారు. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు. డిసెంబర్ 20వ తేదీన పోలింగ్ ఉంటుంది. అదే రోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహించిఫలితాలు వెల్లడిస్తారు. కాగా, ఏపీలో మోపిదేవి వెంకటరమణా రావు, బీదమస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలుఖాళీ అయినవిషయం తెలిసిందే.

## గత పదేళ్లలో రైల్వే శాఖలో 5లక్షల మందికి ఉద్యోగాలు

మెదటిపేజీ తరువాయి

మంత్రి తెలిపారు. 2004 - 2014 మధ్య రైల్వే రిక్రూట్‌మెంట్ సంఖ్య 4.4 లక్షలు అని మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. భారతీయ రైల్వే చరిత్రలో తొలిసారిగా వార్షిక రిక్రూట్‌మెంట్ క్యాలెండర్‌ను ప్రవేశ పెట్టడాన్ని కూడా ఆయన హైలైట్ చేశారు. ఇది అంతకుముందెన్నడూ జరగలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బిఎల్ భైరవ, సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ధరమ్‌వీర్ మీనా, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ నీను తదితరులు పాల్గొన్నారు. పార్లమెంటులో అడుగుపెట్టే ముందు రాజ్యాంగానికి తలవంచాలన్న ప్రధాని నరేంద్ర మోదీ సంజ్ఞను కూడా వైష్ణవ్ అభినందించారు. రాజ్యాంగం పట్ల గౌరవం ప్రతీకాత్మకతకు మించినది.. అది ఆయన చర్యలో ప్రతిబింభిస్తుందన్నారు.కార్యక్రమంలో అసోసియేషన్ కృషిని స్మరించుకునే సావనీర్‌ను వైష్ణవ్ ఆవిష్కరించారు. ముందుగా దీక్షాభూమిలోని సెంట్రల్ మెమోరియల్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రెండు రోజుల సదస్సు ఇవ్వాల్టితో ముగియనుంది.

## తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి

మెదటిపేజీ తరువాయి

ప్రాంతాల్లో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వరంగల్‌తోపాటు మరో మూడు.. పెద్దపల్లి, భద్రాద్రి కొత్త గూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను కోరారన్నారు. అయితే పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో ఫీజిబిలిటీ స్టడీ చేయాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే.. అనంతరం భూసేకరణకు వెళ్ల వచ్చని ఆయన చెప్పారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం మాత్రం రక్షణ శాఖ పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఆ శాఖ నుంచి అనుమతి వస్తే.. ఆదిలాబాద్‌లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అదీకాక ఆదిలాబాద్‌కు ఓ వైపు చత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్రలు సరిహద్దులు ఉన్నాయన్నారు. దీంతో ఆ దరిదాపుల్లో విమానాశ్రయం లేదని గుర్తు చేశారు. అక్కడ విమానాశ్రయం ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. మరోవైపు వరంగల్ విమానాశ్రయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా వ్యవహరిస్తూ.. భూసేకరణకు ఇప్పటికే సర్క్యులర్ సైతం జారీ చేసిందని ఆయన వివరించారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా వరంగల్‌లో విమానాశ్రయాన్ని నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. ఢిల్లీ పర్యటన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా గడుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర పౌర విమానాయానశాఖ మంత్రి కె. రామ్మో హన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి సమా వేశమయ్యారు. అంతకుముందు పౌర విమానయాన శాఖ మంత్రి కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయడంతో.. ఆయనకు ఎదురేగి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇద్దరు ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత తన కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను కేంద్ర మంత్రి శాలువాలతో సత్కరించి.. తిరుమల శ్రీవారి ప్రతిమలను వారికి అందజేశారు. అనంతరం వారు.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతోపాటు ఆ శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.తెలంగాణలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు అనుమతితోపాటు వరంగల్ విమానాశ్రయం అంశాలపై వారు కులంకుషంగా చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులను సైతం సీఎం రేవంత్ రెడ్డి కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు,నిధులు తదితర అంశాలను ఈ సందర్భంగా వారితో సీఎం చర్చించనున్నారు.

## జర్నలిస్టులకు ఇల్లస్థలాల వ్యవహారం

మెదటిపేజీ తరువాయి

ఓ ప్రకటన విడుదల చేశారు. అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గౌరవించాల్సిందేనని స్పష్టం చేశారు. అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కకపోవడానికి పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే ప్రధాన కారణమని విమర్శించారు. 7 ఏళ్ల క్రితం పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పు చేసి ఒక్కో జర్నలిస్టు రూ.2 లక్షల చొప్పున రూ.12 కోట్లు పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించి జేఎన్‌జే హౌసింగ్ సొసైటీ పేరుతో స్థలాలు దక్కించుకున్నారని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఏదో ఒకసాకు చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేతికి అందించకుండా తీవ్రమైన అన్యాయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరంగా ఉన్నాయని వాపోయారు. ఇండ్ల స్థలాలడిగితే లాఠీలతో కొట్టించారని ఆక్షేపించారు. ప్రశ్నించే జర్నలిస్టులను వారి వృత్తిలో కొనసాగకుండా అడుగడుగునా అవమానించిన ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని బండి సంజయ్ గుర్తుచేశారు. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్య ఫలితమే నేటి సుప్రీంకోర్టు తీర్పు. ఈ రెండు పార్టీలు జర్నలిస్టులను రోడ్డు పాల్జేయడమే కాకుండా చేతికి వస్తుందని వేయికళ్లతో ఎదురు చూసిన ఇండ్ల స్థలాలను చేతికి అందకుండా చేశాయి. జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకున్నాయి. సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టు కుటుంబాల బాధ వర్ణణాతీతం. అసలు జర్నలిస్టులు చేసిన తప్పేమిటి. ఈ రెండు పార్టీలకు జర్నలిస్టులపై ఎందుకంత కక్ష. పైసాపైసా కూడబెట్టి డబ్బులు చెల్లించినా ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా 17 ఏళ్లు జాప్యం చేస్తారా. నేటి సమాజంలో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి. చాలీచాలని జీతాలతో బతుకీడుస్తున్నారు. అయినా తమ వార్తలతో నిరంతరం సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు అహర్నిశలు తపన పడతున్నారు. ప్రభుత్వం వాళ్లకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అన్యాయం చేస్తోంది. వాళ్లకు హెల్త్ కార్డులు కూడా పనిచేయడం లేదు. ఉండటానికి ఇండ్లు లేక అ÷-దదె కట్టలేక, పిల్లల ఫీజులు కూడా చెల్లించే స్థోమత లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కుటుంబం కంటే సమాజాన్ని చైతన్యవంతం చేయడమే ప్రధానమని నమ్మి జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూసి ఎంతోమంది జర్నలిస్టులు అసువులు బాశారు. జర్నలిస్టులను ఆదుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తీవ్రంగా విఫలమయ్యాయి' అని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.'ఇకనైనా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు బాధాకరమే అయినప్పటికీ ప్రభుత్వం తనకున్న విచక్షణ అధికారాలను ఉపయోగించి జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలి. అలాగే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇండ్లులేని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ పక్షాన పూర్తిగా సహకరించేందుకు సిద్ధం. అలాగాకుండా ఇండ్ల స్థలాలివ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తే తాము చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. జర్నలిస్టులతో కలిసి మహోద్యమానికి కార్యాచరణ రూపొందిస్తాం. బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పట్టిస్తాం. అదే సమయంలో జర్నలిస్టులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బీజేపీ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్‌లోని జేఎన్జే హౌసింగ్ సొసైటీ జర్నలిస్టులతోపాటు రాష్ట్రంలోని అర్హులైన విలేకరులందరికీ ఇండ్లను కేటాయిస్తాం' అని బండి సంజయ్ హామీ ఇచ్చారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఉన్నత పాఠశాలలో సదస్సు,,,,!

సంగారెడ్డి జిల్లా నవంబర్ 26 (ప్రజాక్షేత్రం) నవంబర్

సంగారెడ్డి జిల్లాలో రాజ్యాంగ దినోత్సవాన్ని పునస్కరించుకొని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో స్థానిక విద్యాభారతి ఉన్నత పాఠశాలలో సదస్సును ప్యానెల్ అడ్వకేట్ సోమశేఖర్ రుదయ్య స్వామిగారు, న్యాయవాది రాఘవేంద్ర నాయక్ నిర్వహించి విద్యార్థులకు రాజ్యాంగ అంశాలపై అవగాహన కల్పించారు.

న్యాయవాదులు మాట్లాడుతూ లా డే విశిష్టతపై, భారత రాజ్యాంగంపై, చట్ట విధానా లపై విద్యార్థులకు తెలియజేసారు. ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలపై అవగాహన కల్పించారు. సరైన వయసు వచ్చేవరకు వాహనాలు నడపకూడదని, ఒకవేళ పై నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపి ప్రమాదానికి కారణమైన కఠిన శిక్ష




తప్పదని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రు లు కూడా శిక్షార్హులేనని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు, విద్యార్థులకు, న్యాయాన్ని అందుకోలేని నిరుపేదలకు న్యాయాన్ని అందించాలనే సదుద్దేశంతో లీగల్ సర్వీసెస్ సంస్థలు ఏర్పడ్డయని, ఆ సంస్థల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో మోటారు వాహ నాల చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితోనే దేశం ముందుకు..

- జిల్లా దిశా కమిటీ మెంబెర్ "వడ్ల నందు"
- ధార్మిక సెల్ అసెంబ్లీ ఇన్చార్జి డాక్టర్ కొప్పుల రాజశేఖర్.




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 26( ప్రజాక్షేత్రం ):**

వికారాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డిఅధ్యక్షతన "రాజ్యాంగ దివస్" కార్యక్రమం నిర్వహించి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి, అంబేద్కర్ కృషి రాజ్యాంగ అమలుతో భారత ప్రజల ఉన్నతమైన హక్కులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, ప్రధాన కార్య దర్శులు విజయ భాస్కర్ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, సీనియర్ నాయకులు కేపీ రాజు, ధార్మిక సెల్ ఇంచార్జి, దిశా కమిటీ మెంబెర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్, న్యాయవాది మనోహర్ రావు, ధారూర్ సోసైటీ వైస్ చైర్మన్ రాజు నాయక్, శివరాజ్, రాములు, ప్యాట శంకర్, మోహన్ రెడ్డి, అమర్, యాదగిరి, రఘు, బండారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## భీంగల్ పట్టణంలోని బీసీ హాస్టల్‌ను తనిఖీ చేసిన మున్సిపల్ కమీషనర్



**భీంగల్ నవంబర్:26(ప్రజాక్షేత్రం):**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని బీసీ బాలుర హాస్టల్లో మంగళ వారం మున్సిపల్ కమీషనర్ వై. రామకృష్ణ తనిఖీ చేయడం జరిగింది. హాస్ట ల్‌లోని స్టోర్ రూమ్, వంటగదిని పరిశీలించడం జరిగింది.పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు.పిల్లలు తినే ఆహారాన్ని నాణ్యతతో అందించాలన్నారు. పప్పులు,కూరగాయలు, బియ్యము ఇతర సరుకులు ఉండే రూములను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వంటగదిని ఎప్పటి కప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వంట పాత్రలను శుభ్రంగా ఉంచు కోవాలన్నారు. హాస్టల్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ కె.నవీన్,ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ సున్నపు ఓంకార్,జవాన్ రాజయ్య,హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా విజయోత్సవాలు



**ములకలపల్లి నవంబర్ 26 (ప్రజాక్షేత్రం):**

మండలంలోని ములకలపల్లి రామచంద్రాపురం పంచాయతీలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణగారు ప్రజా విజయోత్సవాల సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. స్త్రీ నిధి ద్వారా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం మంజూరు చేసిన యూనిట్లను ప్రారంభించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలల కాలంలో ములకలపల్లి మండలంలో చేసినటువంటి అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాల వివరాలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం....

- 100 రాయితీతో చేప పిల్లల పంపిణీ
- సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు...మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి
- చేప పిల్లల పంపిణీ మత్స్యకారులకు వరం- గడప దేవేందర్

**మెదక్ జిల్లా నవంబర్.25 (ప్రజాక్షేత్రం)**

మెదక్ జిల్లా పరిధిలోని పెద్ద చెరువులో చాప పిల్లల పంపిన కార్యక్రమానికి గడప దేవేందర్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా హాజరైన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తుందని చేప పిల్లలను పంపిణీ చేయడం వల్ల మత్స్యకారులకు ఉపాధి ఉంటుందని అలాగే అన్ని వర్గాల సంక్షేమ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని 100% సబ్సిడీతో చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ఈరోజు తూప్రాన్ పెద్ద చెరువులో వదిలేయడం సంతోషకరమని తూప్రాన్ మండలంలో అన్ని చెరువులలో వంద శాతం రాయితీతో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి మాజీ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ భూమ్



రెడ్డి మెదక్ జిల్లా మత్స్యశాఖ చైర్మన్ రామకృష్ణయ్య అక్షయ్ పుట్టి తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి గడం మహేందర్ రెడ్డి తూప్రాన్ పాలకవర్గం సభ్యులు కోడిపాక నారాయణ గుప్తా పల్లెల రవీందర్ భగవాన్ రెడ్డి శ్రీశైలం గౌడ్ రవీందర్ రెడ్డి రాజు నర్సోజి రఘుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు విశ్వరాజ్ దొర నాగరాజ్ గౌడ్ ఉమర్ దుర్గం నగేష్ గంగపుత్ర సభ్యులు బిక్షపతి పోచయ్య సత్తయ్య యాదగిరి ధర్మేష్ శంకర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# వైజాగ్ నేవీ మారథాన్ ఏర్పాట్ల పై జీవీఎంసీ కమిషనర్ పరిశీలన

**విశాఖపట్నం, నవంబర్ 26(ప్రజాక్షేత్రం):**

విశాఖ నగరంలో డిసెంబర్ 15న వైజాగ్ నేవీ మారథాన్ జరగబోతున్నందున సంబంధిత ఏర్పాట్లలో లోపాలు లేకుండా అవసరమగు అనుమతులను మంజూరు చేయాలని జీవీఎంసీ అధికారులకు జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన వైజాగ్ నేవీ కెప్టెన్, రేస్ డైరెక్టర్ టి.ఆర్.ఎస్ కుమార్, జీవిఎంసి అధికారులతో కలిసి ఆర్.కె. బీచ్ సమీప ప్రాంతాలను పరిశీలించారు. ఈ పరిశీలనలో డిసెంబర్ 15వ తేదీన వైజాగ్ నేవీ మారథాన్ 42 కిలోమీటర్లు రన్ ఆర్కే బీచ్ నుండి భీమిలి వరకు నేవీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నందున అందుకు చేస్తున్న ఏర్పాట్లు వివరాలను నేవీ కెప్టెన్ టి.ఆర్.ఎస్ కుమార్ ను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. వైజాగ్ నేవీ మారథాన్ కు సంబంధించి తాగునీరు, ఎలక్ట్రిసిటీ, బార్కే డింగ్, అంబులెన్సులు, పార్కింగ్, హోర్డింగ్స్, డిజిటల్ స్క్రీన్ హోర్డింగ్స్ నేవీ తరఫున ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అందుకు తగిన జీవీఎంసీ పర్మిషన్లను మంజూరు చేయాలని, పారిశుధ్యం పనులు, ఫైర్ సేఫ్టీ వాహనాలను ఏర్పాటు చేయాలని నేవల్ కెప్టెన్ కమిషనర్ ను కోరగా .., కమిషనర్ స్పందిస్తూ వైజాగ్ నేవీ మార్తాన్‌లో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొననున్నందున జీవీఎంసీ తరఫున కావలసిన అనుమతులను మంజూరు చేస్తూ, అవసరమగు ఏర్పాటులను చేపట్టవలసిందిగా ప్రధాన ఇంజనీర్ పి.శివప్రసాద్ రాజుకు, సిసిపి ఏ.ప్రభాకర్ రావుకు, జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ కు కమిషనర్ ఆదేశిస్తూ, ఈ మారథాన్ రన్ లో జీవీఎంసీ తరఫున అధికారులు, ఉద్యోగులు, వార్డు కార్యదర్శులు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీ



ర్ శాంసన్ రాజు, డీసీపీ హరిదాసు, ఏసీబీ సి.హెచ్.మధుసూదన రావు, కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి రాక్షస దరిల మారింది పట్టించుకోని ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు



**మొయినాబాద్ నవంబర్ 26 ( ప్రజాక్షేత్రం)**

మండలంలోని పలు గ్రామాలకు వెళ్ళే ప్రధాన రహదారులు గుంతల మయంగా మారాయి ఈ రోడ్డులో మనుషులకు బయందోళన కలిగిస్తుంది ప్రజలు అసంతృప్తికి లోనవుతున్నారు ముఖ్యంగా బాకారం, అజీజ్ నగర్ నదింపేట్,ముర్తుజగూడ, నాగిరెండ్డి గూడ, గ్రామాల్లో ఇదే పరిస్థితి బీజాపూర్ హైవే రోడ్డు నుండి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బీజాపూర్ హైవే రోడ్డు అతి దగ్గరలో ఉన్న గ్రామాల రోడ్స్ మొత్తం గుంతల మయంగా నే ఉంది ఒకటి యేన్కేపల్లి గ్రామ సరిహద్దు ప్రాంతంలో వరకు



బాగానే ఉంది మిగత ఐదు కిలోమీటర్ల వరకు రోడ్డు అధ్వానంగా తయారైంది ఈ రోడ్డు మార్గంలో ఎన్నో ఫమ్ హౌస్ లు, క్రికెట్ గ్రాండ్‌లు ఉన్నాయి, ఉదయము నుండి సాయంత్రం వరకు వాహనాలు ఎంతో రద్దీగా తిరుగుతూ ఉంటాయి కాబట్టి ప్రభుత్వ ం చొరవతీసుకొని తొందరలో రోడ్డు పనులు ప్రారంభించాలని బకారం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

- పరిపాలన సౌలభ్యం కోసమే నూతన పంచాయతీ భవనాలు...!!

**చింతపల్లి నవంబర్ 26(ప్రజాక్షేత్రం)**

చింతపల్లి మండల పరిధిలోని ధైర్యపురి తండాలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులను సహచర మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు, పార్టీ శ్రేణులు మరియు అధికారులతో కలిసి శంఖుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు. అనంత రం ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు.పరిపాలనా సౌలభ్యంతో పాటు మారుముల పల్లెల అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు నూతన పంచాయతీ భవన నిర్మాణాలకు నిధు లు కేటాయింపులు చేసినట్లు దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ గారు అన్నారు.సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందిస్తున్న కాంగ్రెస్ సర్కారు ప్రజా పాలన కొనసాగి స్తుందన్నారు. పల్లెలో దవాఖానాలు ఏర్పాటు చేసి కార్పొరేట్ వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. అధునాతన హంగులతో పంచా యతీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసు కుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్



కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు ఆంగిరేకుల నాగభూషణం,మాజి జడ్పీటీసీ హరి నాయక్, జంగిటి నర్సింహా,మాజీ ఎంపీపీ రవి నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంగరేకుల గోవర్ధన్,మాస భాస్కర్,శేఖర్ గౌడ్, కసారపు శ్రీను నర్సింహా,నర్సి రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, పి ఏ సి ఎస్ డైరెక్టర్ ఈరటి మల్లేష్, కాంగ్రెస్ నాయకులు శత్రాగ్నారాజు,ఎరుకల జంగయ్య, కొండల్ యాదవ్,శేఖర్ గౌడ్,వసంత, శక్రూ నాయక్,శ్రీశైలం,పంచాయతీ రాజ్ డిఈ జీవన్ సింగ్, ఎం పి డి ఓ సుజాత, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ శేఖర్, ఏ పి ఓ శశిందర్ రెడ్డి,యువ నాయకులు సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాల చేరు ఉద్యోగం సాధించిన సల్బత్తాపూర్ గ్రామ యువకుడు..



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 26( ప్రజా క్షేత్రం):**

వికారాబాద్ బంటారంమండలంలోని పరమతపూర్ గ్రామానికి చెందిన గల్లా రాములు నిరుపేద కుటుంబంలో జన్మించారు. తన తల్లిదండ్రుల రోజు కూలి పని చేసి చదివించారని మా కుటుంబం ప్రకారితే గాని డొక్కాడ ని పరిస్థితి. అయినా రాములు మాత్రం కష్టపడి చదివి మొన్న వెళ్లబడిన జే ఎల్ లెక్చరర్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. మండలంలోని ప్రజలు మరియు గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు రాములు అభినందించారు.

## ప్రతి చిన్నారికి వ్యాధి నిరోధక టీకాలను క్రమం తప్పకుండ అందించాలి

- జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ మాధురి

**నర్సాపూర్ నియోజవర్గం నవంబర్, 26 ( ప్రజాక్షేత్రం)**



నర్సాపూర్ నియోజవర్గం శివ్వంపేట మండల పీఎచ్ సి పరిధిలోని గోమా రంసబ్ సెంటర్ను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్.మాధురి సందర్శిం చారు. గ్రామాల్లో రక్తహీనత కలిగిన గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి చిన్నారికి వ్యాధి నిరోధక టీకాలను,గర్భిణీలకు ఇచ్చే టీకాలను క్రమం తప్పకుండా ఎట్టి పరిస్థితుల్లో అందించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో డీపీహెచ్ఎన్ మంగ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
బుధవారం 27 నవంబర్ 2024

# పురుగులతో ఉన్న కూరగాయలు పెట్టడం సరికాదు

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- నాణ్యత ప్రమాణాలు పాటించని కూరగాయల కాంట్రాక్టును రద్దు చేయాలి
- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్



**కొండాపూర్ ప్రజాక్షేత్రం నవంబర్ 26**

మండల పరిధిలోని గిర్మాపూర్ గురుకుల పాఠశాలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో(కెవిపిఎస్) పర్యటించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న భోజనం పురుగుల అన్నం ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారని దీంతో విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు కూరగాయలు పుచ్చులు నాసిరకంగా ఉంటున్నాయని ఇటీవల విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ ముందు నాణ్యమైన ఆహారం అందించాలని ధర్నా చేసిన పరిస్థితి ఏమాత్రం మారలేదని ఉడకని అన్నం పురుగుల తో ఉన్న కూరగాయలు పెట్టడం సరికాదని అన్నారు ఇప్పటికైనా నాణ్యమైన భోజనం అందించాలని నాసిరకం కూరగాయలు తెచ్చి పెడుతున్న కూరగాయల కాంట్రాక్టర్ వెంటనే రద్దు చేయాలని భోజనం తయారు చేసే స్టీమ్ పాడై రోజులు గడుస్తున్న బాగు చేయడం లేదని వెంటనే బాగు చేయాలని విద్యార్థులకు సురక్షితమైన మంచినీరు అందించాలని విద్యార్థులకు వండి పెట్టే ముందు హాస్టల్ సిబ్బంది భోజనాన్ని పరిశీలించాలని నాసిరకం భోజనం పెట్టడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రతి గురుకుల పాఠశాల హాస్టళ్లను ను ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యటించి ఎలాంటి అవకాతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అర్జున్ ప్రవీణ్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వ్యక్తికి "వాసుపల్లి రూ. 5000 సాయం

- సూపర్ సిక్స్ ను తక్షణమే అమలు చేయాలి...
- జగనన్న ప్రారంభించిన అభివృద్ధి పనులు కొనసాగించాలి...
- మాజీ ఎమ్మెల్యే "వాసుపల్లి" గణేష్ కుమార్



**విశాఖ, దక్షిణం నవంబర్ 26(ప్రజాక్షేత్రం):**

ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆదుకున్నారు. పేదవాళ్లకి అందిస్తున్న సహాయ సహకారంలో భాగంగా 38 వ వార్డుకు చెందిన చేపల బంగారు రాజుకు రూ. 5000 ల నగదు ను మంగళవారం ఆశీలమెట్ట కార్యాలయంలో వాసుపల్లి అందజేశారు. మదర్ థెరిస్సా, బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో పేదలకు అందిస్తున్న ఆర్థిక సాయం తనకెంతో సంతృప్తినిస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి మెరుగైన విద్యా, వైద్యం పేదలకు అందించారని, అలాగే ప్రతి మధ్య పేద తరగతి కుటుంబాలకు ఎన్నో సంక్షేమ పథకాలు రూపాయి అవినీతి లేకుండా వాలంటరీ వ్యవస్థ ద్వారా అందించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి అర్ధ సంవత్సరం గడిచినప్పటికీ పేదవాడికి ఒక్క సంక్షేమం కూడా అందలేదని విమర్శించారు. జగనన్న హయంలో రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసిన మెడికల్ కాలేజీలు, నూతన పోర్టు నిర్మాణాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులకు అందాల్సిన భరోసా, బడ్జెట్లో నిధులు కూడా కేటాయించలేదని వాసుపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అని హామీలిచ్చి ఆరు నెలలు గడుస్తున్న ఒక్క సిక్స్ కూడా కొట్టలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పునరాలోచన చేసి జగనన్న అందించిన సంక్షేమ ఫలాలు పేదలకు చేరవేసేలా చూడాలని హితవు పలికారు. కార్యక్రమంలో 37 వార్డు కార్పొరేటర్ జానకిరామ్, 29 వార్డు అధ్యక్షులు పీతల వాసు, 35 వార్డు అధ్యక్షులు కనకా రెడ్డి, లింగం శ్రీను, దక్షిణ నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, మహేష్ బాబు ఫ్యాన్స్ ప్రెసిడెంట్ అప్పారావు, గనగళ్ల రామరాజు, చింతకాయల వాసు ఆకుల శ్యామ్ తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



## మల్లేపల్లి,మందాపూర్ గ్రామాల్లో ట్రైనీ కలెక్టర్ల పర్యటన



**కొండాపూర్ ప్రజాక్షేత్రం నవంబర్ 26**

కొండాపూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న ఐఆర్ఎస్, ఐపీఎస్, ఐఎంఓఎస్, ఐపీఓఎస్ ట్రైన్ కలెక్టర్లలు మల్లెపల్లి, మందాపూర్ గ్రామాల్లో పర్యటనలో భాగంగా రైతుల ఇంటికి వ్యవసాయం చేసే విధానం గురించి, స్వయం సంఘాల ద్వారా తీసుకున్న రుణాన్ని ఏ విధంగా ఏ విధంగా వ్యాపా రంలో ఉపయోగిస్తారని, తిరిగి ఎలా చెల్లిస్తారని అడిగి తెలుసు కున్నారు. మాదాపూర్ గ్రామంలో ఆ తర్వాత రాజ్యాంగ దినోత్సవ సందర్భం గాభారత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థు లతో కలిసి భోజనం చేసిన అనంతరం అంగన్వాడి, మహిళ సంఘాలు కలిసి వేసి అధికారులకు వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా పనుల జాతరలో భాగంగా కాటిల్ షెడ్ లో ప్రారంభం చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ అధికారు లు సచిన్ చౌబే, మేనగా,దీక్ష,నిఖిల్,భరద్వాజ్, ఉప తాసిల్దార్ మద్రి ప్రదీప్, ఏపీవో వీరప్ప, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, సత్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజాక్షేత్రం:గానుగపాడు**

గానుగపాడు సొసైటీ పరిధిలోని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ చెవుల చందర్రావు ప్రారంభించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా 17% లోపు తేమ ఉన్న రైతుల ధాన్యాన్ని కంటా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి నరసింహారావు, సొసైటీ డైరెక్టర్ లు, రైతులు పాల్గొన్నారు.

# యువకుడి అదృశ్యం

**పెద్దేముల్ నవంబర్26(ప్రజాక్షేత్రం):**



ఓ యువకుడు అదృశ్యమైన ఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ గ్రామానికి చెందిన ఉప్పరి కమలమ్మ మరియు పాపయ్య దంపతులకు చెందిన ఏకైక కుమారుడు ఉప్పరి రాజు (29) గత శుక్రవారం ఉదయం 11:30 గంటల సమయంలో ఇంటి నుండి బయలుదేరి, మెహిదీ పట్నంలో ఉన్న తన సోదరి మంజుల దగ్గరకు వెళ్తానని చెప్పి వెళ్లాడు. కాగా ఒకటి రెండురోజులలో తిరిగి ఇంటికి వస్తాడేమోనని తన రాక కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూశారు. నాలుగు రోజులు గడిచిన కూడా తిరి గి ఇంటికి రాకపోవడంతో, తన మొబైల్ కు ఫోన్ చేశారు. ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడంతో, ఒకవేళ మా బంధువుల వద్దకు గాని, స్నేహితుల దగ్గర గాని వెళ్లాడేమోనని బంధువులకు, స్నేహితులకు కూడా ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. వాళ్ల దగ్గరి నుండి కూడా ఎలాంటి ఆచూకీ తెలియకపో వడంతో, ఇకా..మాకేం తోచక మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో నా కొడుకు ఉప్పరి రాజు కనబడుట లేదు అని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి వెల్లడించారు.

# ఎల్ వో సి చెక్కు అందజేత

**మాక్లూర్ నవంబర్ 26 (ప్రజాక్షేత్రం)**



మాక్లూర్ మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన ధర్మపురి సాదుల లత కు మెడ వెన్నుపూస ఆపరేషన్ చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కృషితో 5 లక్షల ఎల్ వో సి చెక్కును బిజెపి మండల అధ్యక్షులు సురేష్ నాయక్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.
వీరితోపాటు జిల్లా నాయకులు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ఎన్ని మొక్కలు నాటారు ఎన్ని బతికాయి... అధికారులకు ఎమ్మెల్యే ప్రశ్న



**నాంపల్లి నవంబర్ 26(ప్రజాక్షేత్రం)**

మునుగోడు నియోజకవర్గం నాంపల్లి పట్టణంలోని గుర్రంపోడు రోడ్డు నుండి కస్తూరిబా బాలికల విద్యాలయం వరకు 15 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు.... అనంతరం నాంపల్లి గ్రామపంచాయతీ భవన ఆవరణలో నర్సరీని ప్రారంభించారు.. ఈ సందర్భంగా నాంపల్లి మండలం నాంపల్లి పట్టణ కేంద్రంలో ఇప్పటివరకు ఎన్ని మొక్కలు నాటారు ఎన్ని బ్రతికాయి అని ఉపాధి హామీ అధికారులను ఆరా తీశారు... దీంతో నాంపల్లి పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి 1600 మొక్కలు నాటామని తెలిపారు అధికారులు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి ఎల్లిగోటి వెంకటరెడ్డి మండల నాయకులు పెద్దిరెడ్డి రాజురెడ్డి మాజీ వైస్ ఎంపీపీ పానుగంటి వెంకన్న జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి పూల వెంకటయ్య సంగెపు గణేష్ తదితరులు పాల్గొన్నారు

## రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో సమావేశం

**చంద్రుగొండ నవంబర్ 26 (ప్రజాక్షేత్రం):**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నేడు చంద్రుగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అశోక్ వివిధ రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఎం పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాను ప్రదర్శించారు వాటిపై అభ్యంత రాలు ఉంటే తెలపాలన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల నాయ కులు దారం గోవిందరెడ్డి, దారా బాబు, మెడ మోహన్రావు, వారధి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చలికి వణుకుతున్న సంక్షేమ హాస్టల్లు

- పీసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఓబీసీ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ మూల వెంకటరావు



**విశాఖపట్నం, నవంబర్ 26(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో సంక్షేమ వసత గృహాల్లో విద్యార్థిని విద్యార్థులు చలికి గజగజ వణికిపోతున్నారని పీసీసీ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ఓబీసీ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ మూల వెంకటరావు అన్నారు. పలు సంక్షేమ హాస్టల్లు శిథిలావస్థ స్థితికి చేరి కనీస సౌకర్యాలు కరువయ్యాన్నారు. వీరికి ప్రభుత్వం దుప్పట్లు,కార్పెట్లు,చాపలు సైతం పంపిణీ చేయకపోవడంతో చలి తీవ్రతలు తట్టుకోలేక అనేక అవస్థలు పడుతున్నారు. రాష్ట్రంలో లక్ష కంటే ఎక్కువ విద్యార్థులు వివిధ వసతి గృహాల్లో విద్యార్థులు వసతి పొందుతున్నారు. వీరిలో ఎక్కువ శాతం బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులే ఉన్నారు. పది రోజులలో చలి తీవ్రత పెరిగిపోయింది. గత రెండు రోజులుగా అర్ధరాత్రి ఉష్ణోగ్రతలు 20 డిగ్రీలకు పడిపోయాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులు చలికి అల్లాడుతున్నారు. కటిక నేలపై పడుకోవాల్సి రావడంతో చలికి తట్టుకోలేక అనారోగ్యాలకు గురి అవుతున్నారు. చాలా వసతి గృహాలకు తలుపులు కిటికీలు సరిగ్గా లేవు. వీటితో చలివలన నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఒక దుప్పటిని ఇద్దరి ముగ్గురు విద్యార్థులు కప్పుకుంటున్నారు. ఉపముఖ్యమంత్రి నియోజకవర్గంలో చాలా కళాశాల హాస్టల్ లో దుప్పట్లు లేకుండా చలి నుండి రక్షణకు దగ్గర దగ్గరగా పడుకుంటున్నారు. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి తక్షణమే వారికి మెరుగైన సదుపాయాలు కలగజేయాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ఓబీసీ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ మూల వెంకటరావు కోరుతున్నట్లు తెలిపారు.


## దమ్మపేట మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్‌గా

# వాసం రాణి నియామకం

**దమ్మపేట నవంబర్ 26 (ప్రజాక్షేత్రం):**

అశ్వరావుపేట నియోజకవర్గం పరిధి దమ్మపేట మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్‌గా వాసం రాణి నియమకం కరారైనది. ఈ సందర్భంగా రాణిగారి భర్త వాసం శ్రీను.పట్వారి గూడెం నివాసి శ్రీను గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గాను మాజీ సొసైటీ డైరెక్టర్ గా కూడా పని చేసి ఉన్నారు. దమ్మపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్ పర్సన్ సస్పెన్స్ వీడింది. గత కొంతకాలంగా చైర్మన్ ఎవరు అనేదానిపై స్థానిక రాజకీయ వర్గాలలో ఆసక్తికర రాజకీయం కొనసాగుతూ వచ్చింది. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చొరవతో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వాసం శ్రీను భార్య రాణి గారికి మార్కెట్ యార్డు పదవి దక్కింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పెద్దలకు స్థానిక ఎంఎల్ఏ ఆది నారాయణ గారికి మంత్రులు. భట్టి విక్రమార్క గారికి తుమ్మల నాగేశ్వరరావు.గారికి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి. కృతజ్ఞతలు తెలియపరిచినారు. వాసం రాణి నియమకం పట్ల దమ్మ పేట. వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కారం శ్రీరాములు. మారబోయిన. హరిబాబు. జల్లిపల్లి కిషోర్ . శ్రీరాములు.ప్రసాద్ అత్తులూరి. రామారావు. తదితరులు కార్యకర్తలు హర్షం ప్రకటిస్తున్నారు.





JARE ADINARAYANA, MLA
118 - ASWARAOPETA

MLA Camp Office

To,
Sri Thummala Nageswara Rao Garu,
Hon'ble Minister for Agriculture, Marketing, Cooperation and Handlooms & Textiles.

Dt: 28.09.2024.



## మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి..

- తాహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్.



**పెద్దేముల్ నవంబర్ 26(ప్రజాక్షేత్రం):**

విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణా లు పాటించాలని ఎమ్మార్వో వెంకటేశ్ ప్రసాద్ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దే ముల్మండల పరిధిలోని గొట్లపల్లి ఆదర్శ పాఠశాలను సందర్శిం చారు. ఈ మేరకు వంట గదిలోని బియ్యం, కూరగాయలు వంట కాలలో వాడే వివిధ రకాల వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించా రు. అనంతరం పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మరుగుదొడ్లు, వంటగది, తరగతి గదులు ఎప్ప టికప్పుడు శుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కలుషితం లేని నాణ్యమైన భోజనాన్ని అందిం చాల ని, ప్రతిరోజు రాగి జావా అందే విధంగా చూడాలని ప్రిన్సిపాల్ గాయత్రిని ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థులకు భారత రాజ్యాంగం గురించి అవగాహన కల్పించాలని, రోజు కొత్త కొత్త విషయాలు నేర్పిస్తూ.. పిల్లలను ఉత్తేజపరచాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థుల యొక్క హాజరశాతం తగ్గకుండా చూసు కోవాలని పేర్కొన్నారు. ఈ క్రమంలో గ్రామంలోని గ్రామ పంచా యతీలో నిర్వహించిన గ్రామసభకు హాజరై ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సభకు హాజరైన ప్రజలకు రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా రాజ్యాంగం గురించి పలు విషయాలు వాళ్ల ముందు ఉంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కార్యదర్శి, విద్యార్థులు ప్రిన్సిపాల్ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి రాజ్యాంగం మూలస్తంభం వంటిది : రాష్ట్రపతి



**న్యూఢిల్లీ నవంబర్ 26(ప్రజాక్షేత్రం):**

పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరిగాయి. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్ సభ, రాజ్యసభ సభ్యులు పాల్గొన్నారు. రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా హమారా సంవిధాన్, హమారా స్వాభిమాన్ పేరుతో వేడుకలను నిర్వహించారు. రాజ్యంగ వజ్రోత్సవాల సందర్భంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, స్పీకర్, రాహుల్ గాంధీ, ఖర్గే రాజ్యాంగ 75వ వేడుకలకు సంబంధించిన ప్రత్యేక పోస్టల్ స్టాంప్, జ్ఞాపకార్థం నాణెం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ మాట్లాడుతూ... దేశ ప్రజలందరికీ రాజ్యాంగ వజ్రోత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యాంగం భారతదేశ పవిత్ర గ్రంథం అని, ఈ చరిత్రాత్మక ఘటనలో దేశ పౌరులు భాగస్వామ్యం అవుతున్నారని ఆమె పేర్కొన్నారు. 75 ఏళ్ల క్రితం ఇదే రోజున రాజ్యాంగం ఆమోదం పొంది ప్రజాస్వామ్య, గణతంత్ర ఆధారంగా రాజ్యాంగం రూపకల్పన జరిగిందన్నారు. భారత రాజ్యాంగానికి రాజేంద్రప్రసాద్, అంబేద్కర్ మార్గనిర్దేశం చేసి ప్రగతిశీల సూత్రాల గురించి గంథ్రంలో పొందుపరిచారని పేర్కొన్నారు. సమాజానికి రాజ్యాంగం మూల స్తంభం వంటిదని, రాజ్యాంగ రచనలో భాగస్వామ్యులను స్మరించుకోవాలని రాష్ట్రపతి సూచించారు. రాజ్యాంగ నిర్మాణంలో బీ.ఎన్.రావు కీలక భూమిక పోషించారని, 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో అమృత్ మహోత్సవాలు నిర్వహించుకున్నామన్నారు. దేశ లక్ష్యాల సాధనలో అందరం ఐక్యంగా ఉన్నామనే భావన చాటాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు.

## ఓటర్ లిస్ట్ జాబితా పై సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ వెంకయ్య గౌడ్

**శంకర్ పల్లి నవంబర్ 26 (ప్రజాక్షేత్రం):**



శంకర్ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీలతో పొలిటికల్ పార్టీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఓటర్ లిస్టు జాబితాలో మార్పుల చేర్పుల విషయంపై సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్ లిస్ట్ ఫైనల్ పబ్లికేషన్ ఈనెల 30వ తేదీన ఎంపీడీవో కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యాలయాలలో చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ సురేష్, బిజెపి తరపున బండమీది వెంకన్న, కాంగ్రెస్ తరపున పొడవు శ్రీనివాస్, సిపిఎం తరపున మల్లేష్, సిపిఐ తరపున చంద్రయ్య పాల్గొన్నారు.

# నవంబర్ 29 నుండి డిసెంబర్ 1 వరకు విజయవాడలో

## ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్‌పో వివరాలు వెల్లడించిన ఛాంబర్స్ చైర్మన్ శ్రీనాథ్

**విశాఖపట్నం, నవంబర్ 26(ప్రజాక్షేత్రం):**

నవంబర్ 29 నుండి డిసెంబర్ 1 వరకు విజయవాడలో ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్ పో -2024 జరగనున్నట్టు ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఏపీ ఛాంబర్స్) చైర్మన్ శ్రీనాథ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని మేఘాలయ హొటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. విజయవాడలోని ఎస్ ఎస్ కన్వెన్షన్లో 'ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్పో 2024'ని నిర్వహిస్తున్నామని, ఈ ఎక్స్పో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8గంటల వరకు జరగనుందన్నారు. ఈ ఎక్స్ పోను ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగీకరించారని ఆనందం వ్యక్తం చేశారు. హెచ్ ఆర్ డి ,ఐటీ కమ్యూనికేషన్స్ ఎలక్ట్రానిక్స్ కోసం మంత్రి నారా లోకేష్ డిసెంబర్ 1న జరిగే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావడానికి సమ్మతించారని తెలిపారు. అలాగే సెమినార్ సెషన్లలో వివిధ మంత్రులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొంటారని తెలియజేశారు. బిజినెస్ ఎక్స్పో ముఖ్య ఉద్దేశ్యం, దాని ప్రత్యేక బహుళ-రంగాల ప్రాతినిధ్యంతో ఎక్స్పోకు విశేష స్పందన లభించిందన్నారు. ఎక్స్ పోలో ఏర్పాటు చేయడానికి అన్ని స్టాల్స్ ఖరారు అయినట్లు వెల్లడించారు. ఈ స్టాల్స్ అక్కడికి విచ్చేసిన వారందరికీ ఆకర్షిస్తాయని తెలిపారు. ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు నెక్సజెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్బిఐ, కుమార్ పంప్స్, ఏ ఎం గ్రీన్ అమ్మోనియా (1) ప్రైవేట్ లిమిటెడ్, ఎస్ ఎల్ వి గ్రూప్, కృష్ణ మిల్క్ యూనియన్, శ్రీ సిటీ, కాంటినెంటల్ కాఫీ, 10 నుండి 12 ఈవెంట్ల నిర్వాహకులు స్పాన్సర్ చేయడానికి ముందుకు వచ్చారన్నారు. ఇతర 12 ప్రముఖ సంస్థలు బిజినెస్ ఎక్స్పోకు తమ మద్దతును అందించనున్నాయని తెలిపారు. ఎక్స్ పో 3 రోజుల పాటు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. వినూత్న స్థానిక ఉత్పత్తులను హైలైట్ చేస్తూ రాష్ట్ర. ప్రాముఖ్యత ను తెలియజేయడమే ఎక్స్ పో లక్ష్యం అని స్పష్టం చేశారు ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, ఏపీ గిరిజన సహకార కార్పొరేషన్, తదితర




ప్రభుత్వ సంస్థల కార్య క్రమాల గురించి ఎక్స్ పోలో అవ గాహన కలిగిస్తామన్నారు సమా వేశంలో ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు శోభన్ ప్రకాష్, మాజీ చైర్మన్ పైడా కృష్ణ ప్రసాద్, తది తరులు పాల్గొన్నారు.

# వాహనదారులపై పోలీసులు అక్రమ కేసులు

- ట్రాఫిక్ పేరుతో పైసా.. వసూల్..
- ట్రాఫిక్ నియంత్రణకు చొరవ చూపండి
- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు

**అనకాపల్లి,నవంబర్26(ప్రజా క్షేత్రం):**

పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు కోరారు.మంగళవారం ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణపై పలు సూచనలు చేశారు.అనంతరం పైడారావు మాట్లాడుతూ మెయిన్ రోడ్డులో వ్యాపార వాణిజ్య సముదాయాలకు వచ్చే కొనుగోలుదారుల వాహనాల పార్కింగ్కు సెల్లార్లో నిలుపుకొనే విధంగా ఆదేశించాలన్నారు.పుత్పత్లపై వ్యాపారం చేస్తున్న వారికి ప్రత్యామ్నాయం చూపించాలన్నారు.ఈ విషయమై జీవీఎంసీ,రెవెన్యూ, ట్రాఫిక్ అదికారులతో పాటు ప్రజాసంఘాలు,అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. రోజురోజుకు వాహనాల సంఖ్య పెరుగుతుందని,వాటికి తగ్గ పార్కింగ్ స్థలాలు లేకపోవడం ఒక సమస్య, వీటిని ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలన్నారు.ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా 75వ భారత రాజ్యాంగ దినోత్సవం

- రాజ్యాంగం ద్వారానే నేడు అందరూ ఫలాలను అందుకుంటున్నారు.
- అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హెచ్.శేఖర్



**కొండాపూర్ ప్రజాక్షేత్రం నవంబర్ 26.**

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మండల పరిధిలోని మన్సన్ పల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు శేఖర్ తో పాటు సంఘం తో కలిసి రాజ్యాంగ



నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సంఘం రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు 75వ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారానే నేడు అందరూ ఫలాలను అందుకుంటున్నారని పేర్కొన్నారు. సమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. భారతదేశంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం కల్పించిన గొప్పతనమేనని అన్నారు. ఈ ప్రపంచంలో పలు దేశాలు తమ రాజ్యాంగానికి తగ్గట్లు నడుస్తున్నాయి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లోని మన రాజ్యంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని అందరినీ సమానంగా చూడాలని.. అందరికీ అవకాశాలివ్వాలని, ఏ వ్యక్తి అయినా తనకు నచ్చిన మతాన్ని స్వీకరించొచ్చని, ఎవరికైనా ప్రశ్నించే హక్కు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు,శేఖర్,శ్రీకాంత్,శ్రీశైలం,సాయి భాస్కర్, రాజుతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ...

**సంగారెడ్డి జిల్లా నవంబర్ 26(ప్రజాక్షేత్రం**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ : ధర్మ సమాజ్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో 75 వ భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించడం జరిగింది... అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మ్యాతరి మహేందర్ మహారాజ్ మాట్లాడుతూ 2000 సంవత్సరాల అంధకారం తర్వాత, ఈ దేశ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలలు నిర్విరామంగా కృషి చేసి భారత రాజ్యాం గాన్ని రచించి ఆ భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ లో 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదింప జేసిన సందర్భం, భారత ప్రజల జీవితాల్లో చెరగని ముద్రను వేసిందని భారత రాజ్యాంగం ద్వారా ఈ దేశ ప్రజల మౌలిక జీవితాల్లో మార్పు కలిగి ప్రజలు మానవ మర్యాదల్ని, గౌరవాన్ని పొందుతూ జీవిస్తున్న ఈ సందర్భంలో భారత రాజ్యాంగం వల్ల లబ్ధి పొందిన ఈ దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవడానికి భారత రాజ్యాంగ రక్షణ ఆర్మీగా పనిచేయాలని రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే ప్రజాస్వామ్యానికి మనుగడ, ప్రజల జీవితానికి వికాసం కలుగుతుందని అన్నారు

# సమాజంలో ముఖ్యపాత్ర వహించేది జర్నలిస్టులే

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు..
- ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా వాల్మీకి నాగరాజు

**విశాఖపట్నం, నవంబర్ 26(ప్రజాక్షేత్రం):**

ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ వ్యవసాయ అధ్యక్షుడు ఢిల్లీ బాబు రెడ్డి పిలుపుమేరకు విశాఖ జిల్లా సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు ఏపీ ఎంఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు %ఎ%.లత ఆధ్వర్యంలో విశాఖ జిల్లా కార్యవర్గం నియమింపబడింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు.. ముందుగా విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. అనంతరం మేయర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధి లాగా జర్నలిస్టులు ఉంటారని సమాజ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తారని.. సమాజంలో ముఖ్య పాత్ర వహించేది జర్నలిస్టులేనని ప్రజా సమస్యలు వెలికి తీసి న్యాయం జరిగేలాగా చూసేవారు జర్నలిస్ట్ లేనని




కొనియాడారు. అనంతరం ఆమెకు ఏపీ ఎంఎఫ్ సభ్యులు దుస్సాలువతో సత్కరించి జ్ఞాపకని అందజేశారు.. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం జర్నలిస్టులకి అన్యాయం చేసిందని ఈ ప్రభుత్వంలో జర్నలిస్టులకు అన్ని పథకాలు అందేలాగా కృషి చేస్తానని.. ముఖ్యంగా అక్రిడేషన్ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని. టిడిపి ప్రభుత్వంలో జర్నలిస్టులకు న్యాయం జరిగేలాగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని. రానున్న రోజుల్లో జర్నలిస్టులకు ఎటువంటి సమస్య వచ్చినా తప్పకుండా సహాయం అందిస్తామని. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జర్నలిస్టులకు అందవలసిన పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు జర్నలిస్టుకు ఉన్న సమస్యలపై ప్రభుత్వంతో పోరాడుతామని తెలిపారు.. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, బ్రహ్మకుమారి రామేశ్వరి అక్కయ్య, కాంగ్రెస్ పార్టీ స్పోర్ట్స్ చైర్మన్ కమలాకర్, రచయిత నిర్మాత డైరెక్టర్ బోయ నరసింహ రావు, అలాగే ఏపీ ఎంఎఫ్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి సాయినాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామరాజు, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బోలా సతీష్ కుమార్, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు...%ళి8:47 ్రావీ, 11/26/2024ి% ం91 70325 75220: విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు::: అధ్యక్షులుగా చక్రవర్తి, కార్యదర్శి బి సురేష్, కోశాధికారి జి రాజు, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, జాన్ వర బాబు, సహాయ కార్యదర్శిగా భరత్, పవన్, కార్యవర్గ సభ్యులుగా రాజు, శాదిక్, సన్నీ, బాలకృష్ణ, పిల్లా సతీష్, పిల్లా గోపి, గౌరీ శంకర్, సురేష్ పాల్గొన్నారు

## దాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

- ధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్ని సహించం
- ప్రభుత్వ పాఠశాల,కళాశాలలో విద్యార్థుకు,ప్రభుత్వ హాస్పిటల్లలో రోగులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి
- ల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా నవంబర్ 26 (ప్రజాక్షేత్రం)

నర్సాపూర్ నియోజకవర్గం కొల్చారం మండలం పోతన శెట్టిపల్లి గ్రామంలోని ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం మండల కేంద్రంలోని సత్యసాయి రైస్ మిల్ మరియు కేజీవీబీ పాఠశాలలో వంట గదిని ,వంటలను వండే వస్తువులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసి, రైతులకు సత్వరమే వారి అకౌంట్లలో డబ్బులు జమ చేయాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండాలని ఆదేశించారు. ధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్నిసహించమన్నారు. ధాన్యం లోడింగ్ అన్లోడింగ్‌లో ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మిల్లర్లు సహకరించాలన్నారు.పౌష్టిక ఆహారాన్ని అందించాలిప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు,ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మంచి నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు.విద్యార్థులకు ఎలాంటి లోటు పట్లు లేకుండా చూడాలన్నారు.వంట గది,వంట సామగ్రిని ఎపుడు శుభ్రంగా ఉంచాలని,కేజీవీబీ పాఠశాల సిబ్బందికి సుంచించారు.ఈ కార్యక్రమంలో జ్లి వైద్యాధికారి శ్రీరామ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వంట శుభ్రత నాణ్యత పాటించాలి

- మండల ప్రత్యేక అధికారి బిక్షపతి
- ఎంపీడీవో మహేందర్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా నవంబర్ 17 (ప్రజాక్షేత్రం)

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్. నియోజకవర్గం లోని మండల పరిధిలోని బుచ్చినెల్లి గ్రామంలో గల తెలంగాణ రాష్ట్ర మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ కళాశాలలో జహీరాబాద్ మండల ప్రత్యేక అధికారి భిక్షపతి స్థానిక మండల ఎంపీడీఓ మహేందర్ రెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. వంటశాలలో వెళ్లి కూరగాయలు, మిర్చి పౌడర్, పసుపు, అలుగడ్డలు, అల్లం బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల కోసం చేసిన వంటలను విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి, వ్యవసాయ సంచాలకులు భిక్షపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనలు, అల్పాహారం అందించాలని, ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా నాసిరకమైన వంట సరుకులతో వంటలు చేసిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంచాలకులు జహీరాబాద్ భిక్షపతి, మండల అభివృద్ధి అధికారి మహేందర్ రెడ్డి, రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్ లేని వాహనాలు మరియు మైనర్ డ్రైవింగ్ వాహనాలపై రాజేంద్రనగర్ ట్రాఫిక్ డివిజన్ ఏసిపి తో స్పెషల్ డ్రైవ్



చేవెళ్ల నవంబర్ 26 (ప్రజాక్షేత్రం):

మంగళవారం నాడు రాజేంద్రనగర్ ట్రాఫిక్ డివిజన్ ఏసిపి ఏ బాలాజీ మరియు చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యస్ వెంకటేశం సిబ్బందితో కలిసి చేవెళ్ల హనుమాన్ టెంపుల్ చేవెళ్ల టు శంకర్ పల్లి రోడ్ లో నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా నెంబర్ ప్లేట్ లేనటువంటి 17 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. దీనిలో భాగంగా ఆటో డ్రైవర్లకు ద్విచక్ర వాహన దారులకు ఈ క్రింది సూచనలు చేయడం జరిగింది. మైనర్ లు వాహనం నడపకూడదని, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. మైనర్లు ఒక వేళ వాహనం నడిపితే నడిపిన వారితో పాటు వాహన యజ మానుల పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుంద ని ఆయన హెచ్చరించారు. కారులో ప్రయాణించేవారు కచ్చితంగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని వాహనాన్ని నిబంధనల మేరకు వేగం అదుపులో ఉంచుకొని నడపాలని ఆయన తెలిపారు. రోడ్డుపై ఇష్టం వచ్చినట్లు వాహనాలను నడిపి తోటి వారికి ఇబ్బందులు కలిగించడమే కాకుండా ప్రమాదాలకు కూడా కారణ భూతులవుతున్నారని ఇట్లాంటి వారిని గుర్తించడం జరుగుతుందని తదనంతరం కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. వాహన దారులు ప్రతి ఒక్కరు కూడా డ్రైవింగ్ లైసెన్స్ వాహనానికి సంబం ధించిన డాక్యుమెంట్స్ మరియు ఇన్సూరెన్స్ సంబంధించిన పేపర్లు ఎల్లప్పు డూ వాహనంలో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మొబైల్ డ్రైవింగ్ ఆపోజిట్ డ్రైవింగ్ డ్రంకన్ డ్రైవింగ్ రాష్ డ్రైవింగ్ లాంటి వ్యవహారాలను కఠినంగా శిక్షించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వర్షి వాసిలి వాఙ్మయంపై
# పెనుగొండలో అంతర్జాతీయ సదస్సు

హైదరాబాద్ నవంబర్ 26(ప్రజాక్షేత్రం):

2 వ భాగం (కొనసాగుతుంది.)

'విశ్వర్షి'గా పేరుపొందిన డా. వాసిలి వసంతకుమార్ గారు తన కలం నుండి తెలుగు సాహిత్యంలో ఆణిముత్యాల లాంటి 61 పుస్తకాలను సాహిత్య లోకానికి అందించారు .ఈ పుస్తకాలన్నింటిపై సమగ్ర పరిశోధన పత్రాలు వెలువడనున్నాయి. అందుకు పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో ఎస్. వి . కె. పి.ఎస్. అనగా డాక్టర్ కె.ఎస్. రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా నిలవనుంది. నవంబర్ 27, 28 తేదీలలో జరిగే ఈ అంతర్జాతీయ సదస్సులకు దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు, సాహిత్య అభిమానులు, సాహిత్య ప్రియులు, పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు, ఆచార్య బృందం, ప్రపంచం నలు మూలల నుండి హాజరు కానున్నారు. విశ్వర్షి వాసిలీ గారు సదస్సు యొక్క ఉద్దేశాన్ని వివరిస్తూ అంతర్జాతీయ సదస్సుకు సంబంధించి దాదాపు ఇప్పటివరకు వందకు పైగా పరిశోధక పత్రాలు వచ్చాయి. వీటన్నింటినీ యు.జి.సి కేర్ జర్నల్ అయిన మూసి మాస పత్రికలో ప్రచురిస్తాం. సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం సాహిత్య విలువలతో కూడుకొని ఉంటుంది. సదస్సు అనగానే ఈ మధ్యకాలంలో వస్తుప్రధానం, విషయప్రధానం అయిపోయింది. కానీ సదస్సులలో ఎక్కడ కూడా సాహిత్య విలువలు లేకుండా పోతున్నాయి. ఆ సాహిత్య విలువలను నేటి సమాజానికి పరిచయం చేయడం ఈ సదస్సు యొక్క లక్ష్యం అంటారు ఆయన. నేను రాసిన 61 పుస్తకాలలో శీర్షిక, శైలి, శిల్పం, వచనం, వ్యక్తిత్వ వికాసం, ధ్యాన యోగం సాధన, మనస్తత్వ చిత్రణ, సామాజిక ఇతివృత్తాలు, సాంఘిక దురాచారాలు, సాంఘిక సంస్కరణలు, ముఖ్యంగా సంఘజీవనం, సభ్య సమాజం, ఆరోగ్యం, పెళ్లి, సంసారం, లాంటివన్నీ నేను సృష్టించిన సాహిత్య సృజనలో కనిపిస్తూ ఉంటాయి. ఈ పుస్తకాలను చదివిన ఎవరైనా కూడా విశ్వర్షి వాసిలి వసంతకుమార్ లాగా వ్యక్తిత్వ సంపన్నులు కాగలుగుతారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా, సాహిత్య సృజన చేస్తూ, ఎలాంటి ప్రభుత్వ పురస్కారాలకోసం అంగలార్చకుండా, నికార్సయిన సాహిత్య వేత్తగా ఎదిగిన వైనం భావి సాహితి వేత్తలకు ఎందరికో ఆదర్శప్రాయం. ఏ రంగంలో అయినా మిత్రులు ఉంటారు, ప్రత్యర్థులు ఉంటారు, శత్రువులు ఉంటారు, ఆయన ప్రతిభే ఆయనను ఈర్ష్యకు గురి చేసేలా చేసి విశ్వవిద్యాలయాలలోకి అడుగుపెట్టకుండ చేసింది అంటారు వారిని గురించి తెలిసిన ప్రముఖులు. విశ్వవిద్యాలయ స్థాయి ఆచార్యుల కంటే ఎక్కువ పేరు ప్రఖ్యాతులను ఆయన సాహిత్యం ద్వారా సంపాదించారు. ఆయనను చూస్తే నడయాడే సాహితీ ఎన్సైక్లోపీడియా అని అనక తప్పదు. అంత గొప్ప ప్రతిభా సంపన్నుడు, భాషాభిమాని, భాషావేత్త, యోగ శాస్త్రవేత్త, విశ్వ గురువు. ఆయన భారతదేశానికి లభించిన మరో విశ్వ ఋషి. ఈయన సాహిత్యాన్ని పరిశోధిస్తున్న నాకే ఈ భావన కలుగుతుంటే ఆయన సృష్టించిన సాహిత్య సృజన ఎలా ఉంటుందో పాఠకులుగా మీరు అర్థం చేసుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉంది. అంతర్జాతీయ సదస్సు జరిగే పెనుగొండ ఈ విశ్వర్షి సాహిత్యంతో రెండు రోజులపాటు ఓలాలాడనుంది. అంతర్జాతీయ సదస్సు జరిగే పెనుగొండలోని ఎస్.వి. కె.పి.ఎస్ కళాశాల ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోకి వస్తుంది. ఈ విశ్వవిద్యాలయం. 2006వ సంవత్సరంలో ప్రారంభమై 16 సంవత్సరాలుగా ఉభయగోదావరి జిల్లాలలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుంది. ఈ విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖ 2011 వ సంవత్సరంలో ప్రారంభమైంది. నాటి నుండి నేటి వరకు విద్యార్థులకు ఉత్తమ విద్యనందిస్తుంది. ఫలితంగా ఎంతో మంది విద్యార్థులు జే.ఆర్ .ఎఫ్, నెట్, జె ,ఎల్, డి .ఎల్,లు సాధించారు, సాధిస్తున్నారు కూడా. మరెంతోమంది ఉద్యోగ ఉపాధి అవకాశాలను పొందుతున్నారు. తెలుగు శాఖలో ఈ మధ్యకాలంలో ముగ్గురు విద్యార్థులు డాక్టరేట్ పట్టాను కూడా పొందారు. ఇంకో 18 మంది పరిశోధక విద్యార్థులు తమ పరిశోధనలు కొనసాగిస్తున్నారు. ఎల్లప్పుడూ విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడే నలుగురు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో తెలుగు శాఖ తన ప్రస్థానాన్ని కొనసాగిస్తుంది. ఎన్నో జాతీయ. అంతర్జాతీయ సదస్సులను ఈ విశ్వవిద్యాలయం నిర్వహించింది. కోవిడ్ సంక్షోభ సమయంలో 300 మందికి పైగా తెలుగు అధ్యాపకులతో ఆన్లైన్ లో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నిత్యం అధ్యయన, అభ్యాసనాలతో ప్రామాణిక పరిశోధనలతో, తెలుగు భాష సాహిత్య రంగాలలో తన ప్రతిభను చాటుకుంటుంది ఈ విశ్వవిద్యాలయం.లి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో 1974వ సంవత్సరంలో పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండలో ఎస్.వి.కె.పి.ఎస్, డాక్టర్ కె .ఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రారంభించబడింది. న్యాక్ ఏ గ్రేడ్‌తో పాటు సి.పి.ఈ అటానమస్ స్థాయిలను సాధించి విద్యా రంగంలో సమున్నత శిఖరాలకు చేరుకుని నేడు స్వర్ణోత్సవాలకు సమయత్తమవుతూంది. పెనుగొండ పరిసర ప్రాంత విద్యార్థులకు విద్యా కల్పవృక్షంగా సేవలను అందిస్తోంది. ఇప్పటికే పదుల సంఖ్యలో జాతీయ, అంతర్జాతీయ సదస్సులను నిర్వహించింది. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మద్రాస్ విశ్వవిద్యాలయంతో కలిసి 'విశ్వర్షి వాసిలి వాఙ్మయ వరివస్య' పేరుతో మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సదస్సుకు శ్రీకారం చుట్టింది. లి బ్రిటిష్ ప్రభుత్వంలో దేశంలోనే మొట్టమొదటిగా ప్రారంభించబడిన మూడు విశ్వవిద్యాలయాల్లో మద్రాస్ విశ్వవిద్యాలయం ఒకటి. ఇది 1857లో ప్రారంభించబడింది. 1927లో తెలుగు విభాగం ఆవిర్భవించింది. 1937లో డాక్టర్ చిలుకూరి నారాయణరావు



గారు మద్రాస్ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం నుండి మొట్టమొదటి తెలుగులో పి. హెచ్. డి పట్టాను పొందారు. ఇది దేశంలోనే తొలి తెలుగు పీహెచ్.డి. కావడం విశేషం. ఆచార్య కోరాడ రామకృష్ణయ్య, ఆచార్య నిడదవోలు వెంకటరావు, వంటి సాహిత్య దిగ్గజాలు ఎందరో ప్రముఖులు తెలుగు శాఖ ప్రతిష్టను పెంచి పోషించారు. ప్రామాణిక పరిశోధనలకు మద్రాస్ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం పెట్టింది పేరు. అదే ఒరవడిని కొనసాగిస్తూ ఇప్పటివరకు వందలాది మంది పరిశోధకులకు, పరిశోధన పట్టాలను అందించింది. మద్రాస్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఇతర భాషా శాఖలకు చెందిన విద్యార్థులు తెలుగును డిప్లమో కోర్సుగా కూడా అధ్యయనం చేస్తున్నారు. నిరంతరం సాహిత్య సభలు నిర్వహించే మద్రాస్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఇప్పటికే వందలాది జాతీయ, అంతర్జాతీయ సదస్సులను నిర్వహించింది. ఈ సదస్సుకు కన్వీనర్ గా వ్యవహరిస్తున్న డా. కె . వి.ఎస్.డి.వరప్రసాద్ గారు మాకు మంచి మిత్రులు. వరప్రసాద్ గారితో నాకు 2014వ సంవత్సరం నుంచి మంచి అనుబంధం ఉంది. అయితే అంతర్జాతీయ సదస్సు కన్వీనర్ గా వ్యవహరిస్తున్న ఈయన మాత్రం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్.డి. పట్టాను పొందడం ఇక్కడ కొసమెరుపు. ఆచార్య సుమతీ నరేంద్ర గారి దగ్గర పరిశోధక విద్యార్థిగా పీహెచ్.డి. ని పూర్తి చేసి 2011వ సంవత్సరంలో పిహెచ్.డి పట్టాను పొందారు. ఆచార్య సుమతీ నరేంద్ర గారి సారథ్యంలో మునిపల్లె రాజు సాహిత్యం- సమాలోచన అన్న అంశం పైన పరిశోధన చేసి పీహెచ్.డి పట్టాను సాధించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ కేంద్రంగా ఆచార్య సీ. మృణాళిని గారి సారధ్యంలో గురజాడ, గిరీశం షేక్స్పియర్ , ఫాల్టన్స్ పాత్రల తులనాత్మక పరిశీలన అన్న అంశం పైన ఎం.పి.ల్ సిద్ధాంత గ్రంథాన్ని రూపొందించారు.ప్రస్తుతం డా. కె .వి. ఎస్.డి. వరప్రసాద్ గారు రాజమండ్రి నన్నయ్య విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖలో సహాయ ఆచార్యులుగా సేవలందిస్తున్నారు. ఈయన ఆధ్వర్యంలో ఎన్నో జాతీయ, అంతర్జాతీయ సదస్సులు కూడా నిర్వహించడం జరిగింది. అయితే ఆంధ్రరాష్ట్రంలో జరిగే అంతర్జాతీయ సదస్సు నిర్వహణకు కన్వీనర్ గా వ్యవహరిస్తున్న వరప్రసాద్ గారి మూలాలు ఉస్మానియా విశ్వవిద్యాలయంతో ముడిపడి ఉండడం కోసమెరుపు అనిపిస్తుంది. దేశ విదేశాల్లో జరిగే అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ ఉంటారు ఆయన, ఇప్పుడు ఈ అంతర్జాతీయ సదస్సుకు కన్వీనర్ గా వ్యవహరిస్తున్నారు. ఇక్కడ మనం ఇంకొక సాహితీ వేత్తను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. నన్నయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు,డా. తార పట్ల సత్యనారాయణ గారు నడయాడే సాహితి దిగ్గజంగా పేరు ప్రఖ్యాతులు పొందారు. ఆయన ఆధ్వర్యంలో ఎన్నో జాతీయ, అంతర్జాతీయ సదస్సులు జరిగాయి. వ్యాస కర్తగా నేను ఆ సదస్సు లన్నింటిలో పాల్గొన్నాను. ఆయనతో నాకు విడదీయరాని అనుబంధం ఉంది. ఉభయగోదావరి జిల్లాలలో తారపట్ల సత్యనారాయణ గారి గురించి తెలియని వారు ఉండరు, అదేవిధంగా సాహితీ లోకంలో కూడా ఆయన తనదైన ముద్రను వేశాడు. ఇలాంటి ఆణిముత్యాలను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మన తెలుగు జాతికి అందించింది.ఈ సదస్సును నన్నయ్య విశ్వ విద్యాలయంతో పాటు మద్రాస్ విశ్వవిద్యాలయం కూడా సంయుక్తంగా కలిసి నిర్వహిస్తుంది. అయితే మద్రాస్ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య విస్తాలి శంకరరావు గారు పేరెన్నిక గన్న సాహిత్య అగ్రేసరులలో ఆయన ఒకరు. మృదుభాషి, వినయశీలి, సాహితీవేత్త, రంగస్థల కళాకారుడు, ఈయన చిన్నప్పటినుండే రంగస్థల కళాకారులు అయిన విస్తాలి శంకర రావు గారు, ఎం.ఫిల్. పట్టా కోసం హైదరాబాద్. విశ్వవిద్యాలయంలో, ప్రకాశం జిల్లా వీధి నాటకాలు అనే అంశం పైన పరిశోధన చేసి ఎం.ఫిల్. పట్టా పొందారు. ఆ తర్వాత అక్కడే ప్రకాశం జిల్లా జానపద కళారూపాలు ప్రదర్శన సాహిత్య అంశాలు – పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి పిహెచ్.డి. పట్టాను పొందారు. అయినాకూడా ఆయనలో విజ్ఞానతృష్ణ ఆగలేదు. తెలుగు పౌరాణిక రంగస్థలం నాటక సాహిత్యం విశ్లేషణాత్మక అధ్యయనం అనే అంశం పైన డిలీట్ కూడా మద్రాస్ విశ్వవిద్యాలయం వేదికగా పూర్తి చేశారు. అతి తక్కువ కాలంలో డిలీట్ పట్టా పొందిన వారిలో ఆచార్య విస్తాలి



శంకరరావుగారు ఒకరు అంటే అతిశయోక్తి కాదేమో! ప్రస్తుతం ఆయన మద్రాస్ విశ్వవిద్యాలయానికి సెనేట్ సభ్యుడిగా, అకాడమిక్ సభ్యులుగా, దీంతోపాటు తెలుగు శాఖకు అధ్యక్షులుగా కూడా సేవల నందిస్తున్నారు. వివిధ హోదాలలో కొనసాగుతున్నారు. 100కు పైగా జాతీయ స్థాయి సదస్సులలో పరిశో ధక పత్ర సమర్పణలు చేశారు. అంతర్జాతీయ సదస్సులలో 15 పరిశో ధక పత్రాలను సమర్పించారు. ఏడు కాన్ఫరెన్సును, లెక్కకు మిక్కిలి వర్క్ షాప్ లను, నిర్వహించిన ఘనత విస్తాలి శంకర రావు గారికి దక్కుతుంది. దాదాపు ఆయన కలం నుండి 71 సాహిత్య వ్యాసాలు అత్యంత ప్రామాణికమైనవి వెలువడ్డాయి. ఇప్పటివరకు దాదాపు ఆయన అన్ని అంశాలలో కలిపి 25 పుస్తకాలకు సంపాదకత్వం వహిం చి వాటిని సాహితీ ప్రపంచానికి అందజేశారు. ఇలాంటి సాహితీ దిగ్గజం, మరియు డా. కె.వి.ఎస్.డి. వరప్రసాద్ ల సారధ్యంలో ఈ అంతర్జాతీయ స్థాయి సదస్సు ప్రారంభమవ్వడం, సాహితీలోకాన్ని , సాహితి ప్రియులను కచ్చితంగా ఆలరిస్తుందని చెప్పవచ్చు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలో పెనుగొండ అనే చిన్న పట్టణం విస్తరించి ఉంది. దశాబ్దకాలం నాటి మాట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత యొక్క 102 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించినప్పుడు ప్రపంచ నలుమూలల చర్చనీయాంశమైంది. ఆనాడు అన్ని దినపత్రికలో పతాక శీర్షిక ముద్రితమైంది. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కొలువై ఉన్న 102 అడుగుల విగ్రహం ఉన్న ప్రాంతానికి వాసవి ధామ్ అని పేరు పెట్టారు. ఈ వాసవి దమధామ్ కు కూతవేటు దూరంలోనే అంతర్జాతీయ సదస్సు జరిగే ఎస్.వి.కె.పి.ఎస్. కళాశాల ప్రాంగణం ఉంటుంది. ఈ సదస్సుకు అన్నీ తనే అయి వ్యవహరిస్తున్న రంకిరెడ్డి రామ్మోహన్ రెడ్డి గారి తపన, సాహిత్య అభిరుచి, చరిత్ర పట్ల ఆయనకు ఉన్న అవగాహన, సంఘసంస్కరణ అభిలాషలను ఈ సదస్సు సందర్భంగా మనం స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు విజయవంతం కావాలని మనందరం మనసారా కోరుకుందాం. (సమాప్తం) జై ఆంధ్ర ప్రదేశ్ జై తెలంగాణ



డా.జి. భాస్కర్ యాదవ్. అధ్యక్షులు,
తెలుగు శాఖ. ఏ.వీ, కళాశాల హైదరాబాద్

## ప్రజాసంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

- 3.54 లక్షల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ..
- మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి

కూకట్ పల్లి నవంబర్ 26 (ప్రజాక్షేత్రం):

తమ ప్రభుత్వం ప్రజ సంక్షేమం కోసం పని చేస్తుందని మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూడు కోట్ల 54 లక్షల షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి హాజరయ్యారు. అర్హులైన లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో కలిసి చెక్కులను అంద జేశారు. అనంతరం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం తప్ప కుండా నెరవేరుస్తుందని అన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంపై ప్రజలు ఆశతో ఉంటారని ప్రజల ఆశలను వమ్ము చేయకుండా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఎలాంటి పక్షపాత ధోర




ణి ఉండదని అలా ఎవరైనా భావిస్తే వారి భ్రమే అవు తుందన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. భవిష్యత్తులో సైతం ప్రజల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు తుమ్మా వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, సతీష్ గౌడ్, మహమ్మద్, మేక ల రమేష్, మధు గౌడ్, లక్ష్మినారాయణ, మస్తాన్ రెడ్డి, కనకయ్య ముదిరాజ్, అక్బర్, శివ చౌదరి, నలిని కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫుడ్ పాయిజన్...

- మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో ఘటన..

నారాయణపేట జిల్లా నవంబర్ 26 (ప్రజాక్షేత్రం):



మాగనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్‌పాయిజన్ జరిగింది. మంగళవారం నాడు మధ్యాహ్న భోజనం తిని 40 మంది విద్యార్థులు తీవ్ర అస్వ స్థతకు గురయ్యారు. మధ్యాహ్నం 3.30 గంటల తర్వాత పలువురు విద్యార్థు లు తీవ్రమైన కడుపు నొప్పితో విలవిలలాడిపోయారు. వాంతులు, విరేచనాలతో ఇబ్బ ంది పడ్డారు. ఇది గమనించిన పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థు లను ఆస్పత్రికి తరలించారు. మాగనూరు పీహెచ్‌సీలో విద్యార్థులకు చికిత్స అందిం చారు. పరిస్థితి విషమంగా ఉన్న పలువురిని మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. మాగనూరులో ఫుడ్ పాయిజన్ జరగడం ఈ వారంలో ఇది మూడోసారి. దీనిపై స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.